# తూర్పు గోదావరి వార్త



గురువారం ఆగస్టు 15, 2019 8 పేజీలు


## సాంకేతిక విద్యాభివృద్ధికి కృషి: -విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్



**-పరిశ్రమలు, విద్యాసంస్థల అనుసంధానం**
**-యూనివర్శిటీలు అక్రిడేషన్‌లు పొందాలి**
**-ఫీజు రీయింబర్స్ బకాయిలు పాతప్రభుత్వానివే అంటూ కేకలు**

కాకినాడ సిటీ, ఆగస్టు 14, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్ తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం జేఎన్‌టీయూకేలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అసహనానికి గురయ్యారు. పాత్రికేయుల ప్రశ్నలకు సమాధానాలు దాటివేస్తూ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలకు కారణంగా గత ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు. ఆ పార్టీని మీరెందుకు ప్రశ్నించలేదని. జగన్ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీ స్తున్నారంటూ అసహనానికి గురయ్యారు. విశ్వ విద్యా లయాలు బాకీపడిన అనుబంధ ఫీజుల విషయమై పాత్రి కేయులు ప్రశ్నించగా దాంతోపాటు ఫీజు రీయింబర్స్ మెంట్‌పై అసహనం వ్యక్తంచేశారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంకేతిక విశ్వ విద్యాలయం జేఎన్టీయూకేలో దాదాపు రూ.22కోట్లతో పలు ప్రారంభోత్సవాలను మంత్రి చేతులమీదుగా నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జేఎన్ టీయూకేలో నివేదిత, నాగవల్లి, నటరాజ వసతి గృహాలతోపాటు ఎగ్జామినేషన్ సెంటర్, ఇన్నోవేషన్ మిగతా 3లో

## సాంకేతిక విద్యాభివృద్ధికి కృషి:

(మొదటిపేజీ తరువాయి)

రీసెర్చి సెంటర్ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నవిధంగా అమలు చేస్తున్నారని, దానిలో భాగంగా వృత్తి విద్యాకోర్సుల పరిధి మరింత పెంచుతున్నారన్నారు. సుమారు 300 కళాశాలలకు మార్గదర్శకంగా ఉన్న జేఎన్‌టీయూకే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలను అనుసంధానం చేయడంద్వారా ఆదాయం పొందడానికి దోహదపడుతుందని, ఇన్నోవేషన్ రీసెర్చి సెంటర్లద్వారా విద్యార్థులను ప్రోత్సహించేందుకు జేఎన్‌టీయూకే కృషిచేస్తుందన్నారు. విశ్వవిద్యాలయాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందడానికి కృషిచేస్తున్నాయని, ప్రతి కళాశాల ఎన్‌బీఏ గుర్తింపు పొందేలా జేఎన్టీయూకే తనవంతు ప్రయత్నం కొనసాగించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పించడానికి కృషిచేయడంతోపాటు ఫీజు రీయింబర్స్‌మెంటు, ఫీజు నియంత్రణకు రెగ్యులేటరి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. విద్యావంతులు, సీఏంలు, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు దీనిలో సభ్యులుగా ఉంటారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల విషయమై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయస్తామని, ఔట్‌సోర్సింగ్ జీవోల అమలుపై సమాధానం దాటవేశారు. అనంతరం పాత్రికేయు పిల్లలకు నూరుశాతం ఫీజు రాయితీపై ప్రశ్నించగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు పినిపే విశ్వరూప్, ఎమ్మెల్యేలు దాడిశెట్టి రాజా, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఎంపీ గీత, జేఎన్టీయూకే వీసీ రామలింగరాజు, రిజిస్ట్రార్ సుబ్బారావు, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.